# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 175 | పేజీలు : 08 | శుక్రవారం | 03-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# కేబినెట్ భేటీ

**ఆ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులు మంజూరు సహా కీలక నిర్ణయాలు**

**సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ**

**పాఠశాలు, కళాశాలల్లో విద్యార్థులతో పాటు టీచర్లకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని కేబినెట్ నిర్ణయం**

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టంపై న్యాయపోరాటం చేస్తూనే రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సుమారు రూ.7,345 కోట్లతో మూసీ ప్రాజెక్టు మొదటి దశ ప్రాజెక్టు చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయించింది. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులను మంజూరు చేసింది. వీబీజీ రామ్‌జీ పథకంపై నిరసన తెలుపుతూనే తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈనెల 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తొలి డిజిటల్ కేబినెట్ సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టం రాష్ట్రంలో అమలు చేసే అంశంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రాలను సంప్రదించకుండా కనీసం అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా వీబీ జీ రామ్‌జీ చట్టాన్ని కేంద్రం అమల్లోకి తీసుకొచ్చిదంటూ మంత్రివర్గం మరోసారి నిరసన తెలిపింది. అయితే కొత్త చట్టంలో విధించిన నిబంధనలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని పార్లమెంట్?లోనూ కేంద్రం తీరును నిలదీయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

**మూసీ మొదటి ఫేజ్ పనులకు గ్రీన్ సిగ్నల్**

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మొదటి దశ పనులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఫేజ్

## చర్చకు పిలిచి మొహం చాటేశారు

**మంత్రి జూపల్లిపై హరీశ్ రావు ఫైర్**

- చర్చకు పిలిచి మంత్రి జూపల్లి రాలేదని హరీశ్ రావు విమర్శలు
- తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నేతలు, గైర్హాజరైన మంత్రులు
- గన్ పార్క్ వద్దకు వెళ్తుండగా హరీశ్ రావు, ఇతర నేతల అరెస్ట్
- ఖాళీ కుర్చీతో జూపల్లి కోసం కేటీఆర్ ఎదురుచూపులు
- టెండర్లు, అప్పులపై చర్చకు కాంగ్రెస్ భయపడుతోందన్న బీఆర్ఎస్

2



## సవాల్ చేసి వెనక్కి తగ్గారు.. చర్చకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టండి

- చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ నేతలే వెనక్కి తగ్గారని కేటీఆర్ విమర్శ
- హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- అప్పులు, గురుకులాల అంశంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్
- తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి జూపల్లి

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన

**బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్**

2

## గ్రామాల రూపురేఖలు మారుస్తాం

- పవన్ సారథ్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తాం: సీఎం చంద్రబాబు
- ఏపీలోని రైల్వే కోడూరు నుంచి దేశవ్యాప్తంగా వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రూ.11,000 కోట్లతో గ్రామీణ అభివృద్ధి
- రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థలను రెండేళ్లలోనే గాడిన పెట్టాం: సీఎం చంద్రబాబు
- పోలవరం, అమరావతి నిర్మాణాలు ఆగవు..
- స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం అన్ స్టాపబుల్ అని వ్యాఖ్య
- రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో సుమారు

## వాళ్ల డ్రామా చూస్తుంటే... బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

- గురుకుల టెండర్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం
- గన్ పార్క్ వద్ద బహిరంగ చర్చకు కాంగ్రెస్ మంత్రుల పిలుపు
- బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు
- ఇదంతా బిగ్ బాస్ షో అంటూ బీజేపీ నేత బండి సంజయ్ విమర్శ

2



2



## గంజాయి డోర్ డెలివరీ

- మెడిసిన్ పేరుతో స్పీడ్‌పోస్ట్‌లో గంజాయి డోర్ డెలివరీ
- 21 రాష్ట్రాల్లో భారీ నెట్‌వర్క్
- గంజాయి సరఫరా చేస్తున్న సిండికేట్ నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు
- ఔషధాల పేరుతో స్పీడ్ పోస్ట్‌లో గంజాయి డోర్‌డెలివరీ ఇస్తున్న నిందితుడు
- 21 రాష్ట్రాల్లో గంజాయి దందా చేసినట్లు పోలీసులు గుర్తింపు

## 'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి'

- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్- జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్–జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్? నాయకురాలు తన 'చెల్లెలు' అని మోదీ సంబోధించారు.భారత్– జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు

## అన్నాడీఎంకేకు భారీ షాక్..

**టీవీకేలో చేరిన ఇద్దరు మాజీ మంత్రులు**

- 15,000 మంది అనుచరులతో పార్టీలో చేరిన సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్
- అన్నాడీఎంకే నాయకత్వంపై అసంతృప్తితోనే ఈ నిర్ణయమని ప్రకటన
- ఇది ట్రైలర్ మాత్రమేనని, మరిన్ని చేరికలు ఉంటాయని విజయభాస్కర్ వ్యాఖ్య
- పలువురు మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నేతలు కూడా టీవీకేలో చేరిక

2



# వాళ్ల డ్రామా చూస్తుంటే... బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారు.

# కేబినెట్ భేటీ

మొదటి పేజీ తరువాయి

వన్‌లో 7 వేల 345 కోట్ల రూపాయలతో 21 కిలోమీటర్లు అభివృద్ధికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. హిమాయత్ సాగర్ నుంచి ఈసా ఉస్మాన్ సాగర్ నుంచి మూసీ ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు మొదటి దశలో పనులు చేపడతారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ నిర్వహణ, పనుల పర్యవేక్షణ కోసం కొత్తగా 147 పోస్టులను మంజూరు చేయడంతో పాటు ఇతర శాఖల నుంచి సిబ్బంది డిప్యూటేషన్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

**టీచర్లు, లెక్చరర్లకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం**

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని అందించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు జవాబుదారీతనం పెంచే ఆలోచనలో భాగంగా రాష్ట్రంలో సుమారు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి ఈ పథకం వర్తింపజేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టులను కేబినెట్ మంజూరు చేసింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ బేసిక్ పోస్టులు, 4 వేల 235 ఔట్ సోర్సింగ్ పోస్టులకు అనుమతించిన మంత్రిమండలి ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఆ ఆస్పత్రుల్లో వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్‌వోసీలు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**భూముల కేటాయింపు**

గోదాములు, జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయం పలు చోట్ల భూములను కేటాయించింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో నిత్యావసర వస్తువులు గోదాముల నిర్మాణానికి 50 ఎకరాల్న రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ లో 10 ఎకరాలను. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేట్ ప్రకారం కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జవహర్ నవోదయ విద్యాలయాలకు రెండు చోట్ల ప్రభుత్వం స్థలం కేటాయించింది. మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19 ఎకరాల ప్రభుత్వ భూమిని కేబినెట్ కేటాయించింది. జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చర్చకు పిలిచి మొహం చాటేశారు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ పోరు తీవ్రరూపం దాల్చింది. గురుకుల పాఠశాలల టెండర్లు, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరిన మంత్రి జూపల్లి కృష్ణారావు, తీరా సమయం వచ్చేసరికి వెనకడుగు వేశారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం చర్చ కోసం తాము తెలంగాణ భవన్‌కు చేరుకున్నా, మంత్రి రాకపోవడంపై ఆయన మండిపడ్డారు.గురువారం హరీశ్ రావు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అదే సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గన్ పార్క్ వద్ద ఉన్నారన్న సమాచారంతో వారు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య స్వల్ప తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది."చర్చకు రమ్మని సవాల్ విసిరింది వాళ్లే, తీరా మేము వస్తే పోలీసులను ప్రయోగించి అడ్డుకోవడం చూస్తుంటే, టెండర్లలో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే వారు పారిపోయారని స్పష్టమవుతోంది" అని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్ర అప్పు రూ. 8 లక్షల కోట్ల నుంచి రూ. 7 లక్షల కోట్లకు ఎలా తగ్గిందో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ఖాళీ కుర్చీ వేసి వేచి చూశారు. పోలీసుల చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ మంత్రులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు బహిరంగ చర్చకు సవాళ్లు విసురుకున్నారు.

# గంజాయి డోర్ డెలివరీ

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్, ప్రైవేట్ కొరియర్‌ల ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టయింది. హైదరాబాద్‌తో పాటు 21 రాష్ట్రాలకు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఝార్ఖండ్‌కు చెందిన కీలక నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న మరో నలుగురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

గంజాయి నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు

దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న సిండికెట్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. ఔషధాల పేరుతో జార్ఖండ్ నుంచి స్పీడ్ పోస్ట్‌లో దేశంలోని 21 రాష్ట్రాలకు నిందితుడు గంజాయి పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. గుడి మల్కాపూర్ పోలీసుల సహాయంతో జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రా, రాహుల్‌ను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు.

ఇద్దరు కొనుగోలదారులు అరెస్టు

స్పీడ్ పోస్ట్, ప్రైవేట్ కొరియర్‌లు, రైళ్లు, విమానాల ద్వారా గంజాయి రవాణా చేశారని సీపీ సజ్జనార్ వెల్లడించారు. పార్సిల్‌లో మెడిసిన్ ఉందని చెప్పి పోస్టల్ అధికారులను నిందితులు ఏమార్చారని చెప్పారు. ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ జరిగిందని సజ్జనార్ వివరించారు. మ్యాంగో ఫ్లవర్, స్టిక్ వంటి కోడ్ పదాలతో డ్రగ్స్ లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఇద్దరు కొనుగోలుదారులను అరెస్ట్ చేసి 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. అనుమానాస్పద పార్సిళ్ల సమాచారాన్ని డయల్ 100 ద్వారా తెలపాలని సజ్జనార్ సూచించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న 22 మంది హెచ్?–న్యూ పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు.

# 'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి'

మొదటి పేజీ తరువాయి

120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్,? జపాన్ నుంచి భారత్?కు 10 ట్రిలియన్?ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు.మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్– జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# అన్నాడీఎంకేకు భారీ షాక్..

మొదటి పేజీ తరువాయి

తమిళనాడులో అన్నాడీఎంకేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు డాక్టర్ సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్ అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరారు. వీరితో పాటు సుమారు 15,000 మంది మద్దతుదారులు కూడా పార్టీ మారడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చెన్నై సమీపంలోని మామల్లపురంలో గల ఒక ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. మంత్రి ఆధవ్ అర్జున కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అన్నాడీఎంకే నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితోనే తాము పార్టీ మారుతున్నట్లు మాజీ మంత్రులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి. విజయభాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు మరియు తర్వాత కూడా టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని తాము పార్టీ అధిష్ఠానానికి పలుమార్లు సూచించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజీఆర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా డీఎంకేతో పొత్తుకు ప్రయత్నిస్తుండటంతో తాము పార్టీలో ఇమడలేకపోయామని తెలిపారు. ప్రజల్లో అపారమైన విశ్వాసం నింపిన విజయ్ నాయకత్వంలోని టీవీకేలో చేరడమే సముచితమైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన అతిపెద్ద చేరికల్లో ఇది ఒకటి. ఈ ఇద్దరు మాజీ మంత్రులతో పాటు మరో మాజీ మంత్రి ఎస్. వలర్మతి, ఎం.ఎస్.ఎం. ఆనందన్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, 208 మంది యూనియన్ కార్యదర్శులు కూడా టీవీకేలో చేరారు. కరూర్, పుదుక్కోట్టై జిల్లాల నుంచి సుమారు 200 బస్సులు, 600 కార్లలో భారీ సంఖ్యలో మద్దతుదారులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ చేరికలు కేవలం 'ట్రైలర్' మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో టీవీకే వంద శాతం విజయం సాధిస్తుందని విజయభాస్కర్ ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామాల రూపురేఖలు మారుస్తాం

మొదటి పేజీ తరువాయి

రూ.11,000 కోట్లకు పైగా నిధులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 125 రోజుల పనిదినాలు కల్పించి, రహదారులు, డ్రైనేజీలు, కాలువలు వంటి శాశ్వత ఆస్తుల కల్పనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు.గురువారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కవారిపల్లి గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఉపాధి హామీ పథకం (నరేగా) కూడా రాయలసీమ నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు మళ్ళీ వీబీ జీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే దేశవ్యాప్తంగా ప్రారంభం కావడం మనందరికీ గర్వకారణం. కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్రం రూ.4,000 కోట్లు కలిపి మొత్తం రూ.11,000 కోట్లకు పైగా నిధులతో గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తాం. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏ పనైనా చేపట్టవచ్చు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లను కూడా నిర్మించుకోవచ్చు. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేస్తాం" అని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసమైందని, జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారని చంద్రబాబు ఆరోపించారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి, కేవలం రెండేళ్లలోనే మాట నిలబెట్టుకున్నాం. ఇప్పుడు రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నాం. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికలకు ముందు ఒకటి, తర్వాత మరొకటి. ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థమైందా? అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమ దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం. త్వరలో రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే సత్యవేడులో హీరో మోటార్స్ ఉండగా, త్వరలో తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ రాబోతోంది. పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టడంతో పాటు రైల్వే జోన్ సాధించాం" అని తెలిపారు.కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే తోతాపురి మామిడి రైతుల సమస్యలు, రహదారులు, పీఎంఏవై గృహాల కోసం నిధులు కేటాయించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు."భారత మాతకు వికసిత్ భారత్, తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర మా సంకల్పం. బంగారం గనులున్న జొన్నగిరి పేరును చారిత్రక స్వర్ణ గిరిగా మార్చాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన అన్ స్టాపబుల్" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేశ్ పాశ్వాన్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# సవాల్ చేసి వెనక్కి తగ్గారు.. చర్చకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టండి

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. సవాళ్లు విసిరే ముందు వాటిని నిలబెట్టుకునే ధైర్యం ఉండాలని అన్నారు.గన్‌పార్క్‌కు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. ప్రభుత్వానికి ఏ అంశంపైనా బహిరంగ చర్చ చేపట్టే ధైర్యం లేదని ఆరోపించారు. హరీశ్‌రావు సహా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందే అన్ని వాస్తవాలు చెప్పాలని భావించినా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు.రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన సవాల్ కేటీఆర్, హరీశ్‌రావులకు కాదని తెలిపారు. నేరుగా కేసీఆర్‌కేనని స్పష్టం చేశారు. తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు.

# విజ్ఞానం...నైపుణ్యం... సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి...

- అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానానికి చేరుకోవాలి.
- జులై 7న మాదిగల (ఎమ్మార్పీఎస్) జెండా పండుగను విజయవంతం చేయాలి....
- యాదాద్రి దేవస్థానము ట్రస్ట్ బోర్డులో మాదిగ సామాజిక వర్గానికి స్థానం కల్పించాలి...
- యాదాద్రి జిల్లాలోని స్థానికులకు అవకాశం కల్పించక పోవడం అన్యాయం....
- యాదాద్రి దేవస్థానము ట్రస్ట్ కమిటీని పునఃసమీక్షించాలి....
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని జూలై 7 న ఎమ్మారపియస్ 32 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణం లోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా స్థాయి అత్యవసర ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం రోజు జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ... మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ... మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగలల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, వ్యాపార, రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారు, ఆస్తులు లేని వారు మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జులై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి) ట్రస్ట్ బోర్డులో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు, యాదాద్రి జిల్లా వాసులకు స్థానం కల్పించకపోవడం దారుణమని ఈ విషయంలో మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వం ట్రస్ట్ బోర్డు కమిటీ పట్ల పు:నరాలోచన చేయాలని లేని పక్షంలో ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని చెపడుతామని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నేత బండారు రవివర్థన్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, జిల్లా నాయకులు బండారు శివశంకర్ మాదిగ, కందుల నర్సింగ రావు మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ, అందే సాయి మాదిగ, కరీం, బూడిద నాగరాజు మాదిగ, నారికడప మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కాంమ్రేడ్ కోలా శంకర్ ఆశయాలను కొనసాగిద్దాం....

**కొలనుపాకలో ఘనంగా కోలా శంకర్ 36వ వర్ధంతి**
**పి.డి.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తూ విద్యార్థి, యువజన, రైతు, కూలీల సమస్యల పరిష్కారం కోసం, పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా నిరంతరం పోరాడిన అమరజీవి కామ్రేడ్ కోలా శంకర్ ఆశయాల సాధన కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థులపై ఉందని పి.డి.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అన్నారు. కోలా శంకర్ 36వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో ఘనంగా 36 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ జండావిష్కరణ చేయగా కోల శంకర్ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ...కామ్రేడ్ కోలా శంకర్ విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని, విద్యార్థి సమస్యలతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు, శ్రామిక ప్రజల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడారని అన్నారు. ప్రజా సమస్యలపై ఆయన చూపిన నిబద్ధతను చూసి ఓర్వలేక అప్పటి ఆర్.ఎస్.యూ కు చెందిన వ్యక్తులు కిరాతకంగా కామ్రేడ్ శంకర్‌ను భౌతికంగా హత్య చేశారని పేర్కొన్నారు. కానీ వ్యక్తిని హత్య చేయగలిగినా, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ఎవరూ అంతం చేయలేరని అన్నారు. నేడు విద్యా రంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. విద్య హక్కును కాపాడేందుకు, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందేలా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థి ఉద్యమాలే సమాజంలో ప్రజాస్వామిక విలువలను కాపాడగల శక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమరుల త్యాగాలను కేవలం వర్ధంతి, జయంతి కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, వారు చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగినపుడే వారి ఆశయాలను సాధించగలుగుతామని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగించిన కామ్రేడ్ కోలా శంకర్ ఆశయాలను నేటి తరం విద్యార్థులు అధ్యయనం చేసి, వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కోలా శంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యా రంగ సమస్యలు, నిరుద్యోగం, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, పి.డి.ఎస్.యు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, ఏఐకెఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, నాయకులు గడ్డం మంకయ్య, ఇక్కిరి శ్రీనివాస్, కొంగర సాయిరామ్, ఉచ్చంతల మల్లేష్, పైసా రాందాస్, శికిలం వెంకటేష్,కోలా సోమయ్య, ఎర్రబెల్లి ఐలయ్య, మామిడాల భానుచందర్, మామిడల మహేష్, కడకంచి బీరయ్య, కుర్రి మార్కండేయ, కల్లెపు చంద్రయ్య, ఇరుగదిండ్ల వెంకటేష్, వడ్డేపల్లి బాలరాజు, మేకల వెంకటేష్, కృష్ణ మూర్తి, పుర్మ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కలకలం..
## 20 మంది మహిళలు అరెస్ట్

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, తెలంగాణ డెస్క్: హైదరాబాద్ లోని శంషాబాద్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ వీసా మోసం వెలుగుచూసింది. నకిలీ వీసాలతో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలను ఇమ్మిగ్రేషన్ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం.. సదరు మహిళలంతా ఒమన్ ఎయిర్‌వేస్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ తనిఖీలు నిర్వహిస్తుండగా, వారు సమర్పించిన వీసాలు నకిలీవని అధికారులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇమ్మిగ్రేషన్ సిబ్బంది వారిని వెంటనే అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ క్రైమ్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు.

ఏజెంట్ చేతిలో మోసపోయామంటూ బాధితుల ఆవేదన..

పోలీసుల విచారణలో బాధితులు కన్నీరుమున్నీరైనట్లు తెలుస్తుంది. ఉపాధి కోసం తాము విదేశాలకు వెళ్లేందుకు ఒక ట్రావెల్ ఏజెంట్‌ను ఆశ్రయించామని, అతను అసలు వీసాలు అని చెప్పి తమ వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేశాడని మహిళలు వాపోయారు. తమకు ఎలాంటి తప్పు తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు, సదరు మహిళలను మోసం చేసిన ముఠా, ఏజెంట్ ఎవరనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సమాచారం అందుతుంది.




# కొలనుపాక గ్రామంలో బహునిది సినిమా షూటింగ్ సందడి....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలంపాక గ్రామంలో బహునిది సినిమా షూటింగ్ సందడి గురువారం రోజు సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో టి.రాము దర్శకత్వంలో బహునిది సినిమా షూటింగు ప్రారంభమైంది. ఈ సందర్భంగా టి.రాము మాట్లాడుతూ....భారతదేశంలో నిధులు నిక్షేపాలు వెలికి తీసే ప్రయత్నంలో బహునిది చిత్రం తోడుపడుతుందని అన్నారు. భారతదేశ పవిత్రత గొప్పతనాన్ని ఈ చిత్రం చెప్పడానికి ఈ చిత్రం తీస్తున్నామని ఆయన మీడియాకు తెలిపారు. గాలి చిత్రంలో అమ్మవారి పాత్ర నటించిన రోజా రాణి ఈ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇందులో రామ్ ప్రసాద్, అంజలి, జెఎన్ఆర్ నవీన్, శ్రీకాంత్ రామశర్మ, చంద్రన్న, భద్రాచారి అంజలి, కెమెరా మెన్ ప్రకాష్ కర్నె, బివి సుబ్బారెడ్డి చంద్రకళ (చిన్ని) పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఘనంగా కోలా శంకర్ 36వ వర్ధంతి కార్యక్రమం...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని సిపిఐ(ఎంఎల్)ఎన్డీఆర్ కార్యాలయంలో పి.డి.ఎస్.యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోలా శంకర్ 36వ వర్ధంతి కార్యక్రమం పి.డి.ఎస్.యు ఉపాధ్యక్షుడు టీ.శ్రవణ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు మాజీ నాయకులు, ప్రస్తుత ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య శంకర్ చిత్రపటానికి పూలమాలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ.... శాస్త్రీయ విద్యాసాధన కోసం,విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తున్న క్రమంలో అది చూసి ఓరువని అతివాదం తలకెక్కిన అరాచక రాడికల్స్ కామ్రేడ్ కోలా శంకరును ఆలేరు పట్టణ కేంద్రంలో కాపుగాసి గొడ్డలితో నరికి అతికిరాతకంగా హత్య చేశారని తెలిపారు. శంకర్ భౌతికంగా దూరమై 36 సంవత్సరాలు గడిచిన ఆయన పోరాటం మార్గాన్ని రూపుమాపలేకపోయారు. శాస్త్రీయ విద్యాసాధన లక్ష్యంగా పనిచేసిన కోలాశంకర్ మార్గంలో విద్యార్థులు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.నాగరాజు, పి.సునీల్, పి.సాయిలు, బి.మల్లయ్య, ఏ.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిక్ లీవ్ కావాలంటే ప్రూఫ్ చూపించాల్సిందే!

బెర్లిన్: ఐరోపా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించే లక్ష్యంతో జర్మనీ ప్రభుత్వం సమగ్ర సంస్కరణల ప్యాకేజీని ఆవిష్కరించింది. అయితే ఈ ప్యాకేజీలోని ఒక ప్రతిపాదనపైన ఇప్పుడు విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అదే సిక్ లీవ్ నిబంధనలు కఠినతరం చేయడం. ఇకపై ఉద్యోగులు సిక్ లీవ్ పెడితే దానికి సంబంధించిన వైద్య ధ్రువీకరణ పత్రం సెలవు పెట్టిన మొదటి రోజే సమర్పించాలి.అంతకుముందు ఉద్యోగులు ఎలాంటి డాక్టర్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేకుండా మూడు రోజులు సిక్ లీవ్‌ను వినియోగించుకునే వారు.
ఉత్పాదకతను పెంచడానికి, అభివృద్ధికి అవరోధంగా మారుతున్న దీర్ఘకాలిక ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి జర్మనీ ప్రభుత్వం విస్తృతంగా సంస్కరణలు చేపడుతున్నది.

# హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులా?

**ఇది ప్రజాస్వామ్యమా...**

**లేక నిర్బంధ రాజ్యమా?**

**టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు**

**కప్పాటి పాండురంగా రెడ్డి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 02, తెలంగాణ బ్యూరో : ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అణచివేత రాజకీయాలకు పాల్పడుతోందని, ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూడటం అత్యంత దుర్మార్గమని టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఉద్యమ నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను, పార్టీ నాయకులను అర్ధరాత్రి వేళల్లో ముందస్తుగా, అక్రమంగా గృహ నిర్బంధాలు మరియు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం రోజు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనరెట్ కందుకూరు పి.ఎస్ పరిదిలోని బాచుపల్లిలోని తమ నివాసగృహంలో పాండురంగా రెడ్డిని తెల్లవారుజామున అక్రమ అరెస్టును నిరసిస్తూ విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో పాండురంగారెడ్డి తెలిపారు....ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సాగుతున్న ఈ నిర్బంధ పాలనపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... "తెలంగాణ సిద్ధాంతం కోసం, స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వంచిస్తోంది. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఇప్పుడు 'ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' పేరుతో కాలయాపన చేయడం సరికాదు. ఉద్యమకారులకు ఇస్తామన్న ఇంటి స్థలాలు, ఇతర హామీలు మరియు హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఆందోళనలు, నిరసనలు చేస్తుంటే.. సహించలేక ఖాకీలను ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయించడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోంది." ఎన్నికల నాడు ఓట్ల కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకోమంటే.. ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేయడమేనా ప్రజా పాలనా విధానం?



ప్రజా సమస్యలపై, ఉద్యమకారుల ఆవేదనపై గళమెత్తితే సంకెళ్లు వేసి భయభ్రాంతులకు గురిచేస్తారా? ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కి, హక్కుల కోసం పోరాడే వారిపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం. ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత ధోరణిని వీడి, తక్షణమే కాలయాపన చేయకుండా ఉద్యమకారులందరికీ ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని, ఇతర వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కప్పాటి పాండురంగా రెడ్డి డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను, ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు



తెలుసుకున్నారు. మూడు షిఫ్టుల్లో రోగులకు సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,



వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హాస్పటల్ సూపర్డెంట్ ఎం రాధా మోహన్, డివైసిఎస్ఆర్ఎంఓ సీతారాం, ఆర్ ఎం ఓ చైతన్య, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి దఫా ఐ.టి.ఐ. అడ్మిషన్లు కొరకు ఆహ్వానం

**ఆర్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
విద్యార్థులకు తెలియ చేయునది ఏమనగా ఆగస్టు 2026 సెషన్ కొరకు ఎన్సివిటి ప్యాటర్న్ క్రింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ – ఇంజనీరింగ్ ట్రేడ్ లలో శిక్షణ పొందడానికి రాష్ట్రంలోని గవర్నమెంట్ ప్రైవేట్ ఐటిఐలలో ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)లలో ఉన్న మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియస్, పర్చ్యువల్ ఎనాలిసిస్ అండ్ డిజైనర్ (ఎఫ్ ఈ ఎం), సి.ఎన్.సి, మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ మరియు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్స్ లలో ఉన్న సీట్ల కొరకు అడ్మిషన్లు ఆన్లైన్లో ఐటిఐ గవర్నమెంట్ వెబ్సైట్ లో నిజ ధృవపత్రాల ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలని ఆర్ ఐ టి ఐ భద్రాచలం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దఫా అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ దాఖలుకు తేదీ: 10-07-2026 వరకు పొడిగించబడినదని ఆయన అన్నారు. ఆసక్తి ఉన్నవారు. ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, రోజువారీ ఆన్లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సంబంధిత ఐటిఐ లో సీట్లు కేటాయించబడతాయని, ఎంపిక అయిన అభ్యర్థుల మొబైల్ ఫోన్ కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని, కావున ఐటిఐ లో సీట్ పొందాలనుకునే వారు సంబంధిత ఐటిఐ లో ఐటిఐ రిజిస్ట్రేషన్ ఫామ్, ఒరిజినల్ సర్టిఫికెట్ ఎస్ ఎస్ సి మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, వన్ టు టెన్త్ బోనఫైడ్ సర్టిఫికెట్ టిసి, ఫోటోగ్రాఫ్ (2) ఒక సెట్ జిరాక్స్ కాపీస్ అండ్ ఇతర సంబంధిత సర్టిఫికెట్స్ తో సంబంధిత ప్రభుత్వ/ ప్రైవేట్ ఐటిఐ లో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మొదటి దఫా వాక్ – ఇన్ అడ్మిషన్ 2026 కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని, ఇట్టి అవకాశమును అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోగలరని ఆయన కోరారు.




# ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం..

# గొల్లచర్లలో బ్యాంకింగ్ అవగాహనకు విశేష స్పందన

హైదరాబాద్ పల్స్, జూలై 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
గ్రామీణ ప్రజలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు బ్యాంకింగ్ సేవలను ప్రతి కుటుంబానికి చేరవేయాలనే ఉద్దేశంతో డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ రైతు వేదికలో గురువారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ అయూబ్ ఆధ్వర్యంలో వరంగల్ డీసీసీ బ్యాంక్, నాబార్డ్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు బ్యాంకు ఖాతాల సక్రమ వినియోగం, క్రమం తప్పకుండా పొదుపు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఫిక్స్ డిపాజిట్ల ప్రాధాన్యత, రైతులు, మహిళలు, స్వయం ఉపాధి వర్గాలకు అందుబాటులో ఉన్న వివిధ రకాల రుణ సదుపాయాలపై సమగ్రంగా వివరించారు. కుటుంబ ఆర్థిక భద్రతకు ప్రణాళికాబద్ధమైన పొదుపు ఎంతో అవసరమని సూచించారు. అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, కేవైసీ, ఈ-కేవైసీ, వీ-కేవైసీ విధానాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవల వినియోగం, సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బుర్రకథ కళాజాత బృందం ఆటలు, పాటలు, ఇంద్రజాల ప్రదర్శనల ద్వారా బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యత, పొదుపు అవసరం, బీమా పథకాల ప్రయోజనాలను వినూత్నంగా వివరించి గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో



గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, సూపర్వైజర్ అంజయ్య, తిలక్, సంపత్, మురళి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను సందర్శించిన తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్

**తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి**



**కుత్బుల్లాపూర్, జులై 02, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి కుత్బుల్లాపూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యూర్ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు క్యూర్ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, క్యూర్ నిధులు, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

## సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**పికెట్, జూలై 02, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 52 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఎవరైనా అత్యవసర వైద్య సహాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారందరికీ త్వరితగతిన సహాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## దూలపల్లి 289 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బైరి శివకుమార్ గౌడ్

**మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియామకం**



**దూలపల్లి, జూలై 02, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
దూల్లపల్లి 289 డివిజన్ అధ్యక్షుడిగా బైరి శివకుమార్ గౌడ్ నూతనంగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఈ నియామకాన్ని ప్రకటించింది. యువ నాయకుడిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శివకుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం ఈ బాధ్యతలు అప్పగించింది. నియామకం నేపథ్యంలో దూలపల్లి, పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డివిజన్ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ లోని ప్రతి కార్యకర్తను, నాయకుడిని కలుపుకొని పోతు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలి : మాజీ కార్పొరేటర్

### తన నివాసంలో డివిజన్ల బి.ఎల్.ఏలకు దిశా నిర్దేశం



**ఓల్డ్ బోయినపల్లి, జూలై 02,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్ పేట్ డివిజన్ లలో జరుగుతున్న సర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ మరియు ఫారం నింపే ప్రక్రియపై బి.ఎల్.ఏ లతో ఓల్డ్ బోయినపల్లి లోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్మాట్లాడుతూ బి.ఎల్.ఏలు ప్రతి ఇంటికి చేరుకొని అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బి.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రజలకు ఫారం నింపే విధానంపై అవగాహన కల్పించాలని, అవసరమైన వారికి సహాయం అందించాలని కోరారు. పంపిణీ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు ఫారాల పంపిణీ పురోగతిని సమీక్షిస్తూ,ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బి.ఎల్.ఏలకు సూచించారు. ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేసి సర్ ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కీ.శే గొట్టి ముక్కల పద్మారావు 12వ రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం

### చిత్ర పటానికి పూలు వేసి నివాళులు



**కూకట్పల్లి, జూలై 02, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** ప్రముఖ సినీ నిర్మాత , బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు కీ శే. గొట్టి ముక్కల పద్మా రావు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నిర్వహించిన 12వ రోజు శ్రద్ధాంజలి కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగత కీ శే.గొట్టి ముక్కల పద్మా రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ మెంబర్ షిప్ ఇంచార్జి గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్ పల్లి కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ ఎస్‌ఓటీ భారీగా గంజాయి స్వాధీన్యం

### 34.50 కిలోల గంజాయి, 3 నిందితులలో 1 పరారీలో



అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 02 : అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌వోటీ సంయుక్త ఆపరేషన్‌లో ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న 34.50 కిలోల ఎండిన గంజాయిని స్వాధీనం చేసి ముగ్గురు నిందితుల్ని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసిన మాదకద్రవ్యాల విలువ సుమారు రూ.17 లక్షలుగా పోలీసు సూచించారు.సూచన ఆధారంగా చర్య చేపట్టిన పోలీసులు ఒఆర్ఆర్ సుల్తాన్‌పూర్ ఎగ్జిట్-4 వద్ద మహీంద్రా బొలెరో (ఓడి 30 ఎ 7774) పికప్ వాహనాన్ని తనిఖీ చేసినప్పుడే ప్రత్యేకంగా తయారు చేసిన అరల్లో 17 ప్యాకెట్లుగా దాచిన గంజాయి కనుగొనబడింది. వాహనంలో నుండి రెండు మొబైల్ ఫోన్లు మరియు పికప్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ గుర్తించిన నిందితులు:సుఖ్‌దేవ్, సుమిత్ బిపారి, బాబుల్ మండల్. ప్రధాన నిందితుడు సుఖ్‌దేవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆపరేషన్‌ను శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చి. శ్రీనివాస్, ఎస్‌ఓటీ డీసీపీ పి. శోభన్ కుమార్, ఏడీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏడీసీపీ ఎ. విశ్వప్రసాద్, ఆర్సీ పురం డివిజన్ ఏసీపీ చి. వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షించారు. స్థానికంగా అమీన్‌పూర్ ఎస్‌హెచ్‌సి పి. నరేష్, ఆర్. శ్యామ్, ఎస్‌ఓటీ ఇన్స్పెక్టర్ సుందర్ రెడ్డి, ఎస్ఐపీ కే. రాజేష్, ఎస్ఐపీ టి. విజయ్‌రావు మరియు అమీన్‌పూర్ పోలీస్ బృందం కారనంగా పనిచేశారు. ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ ఘటనపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు నడుస్తుందని సీఐ పి. నరేష్ తెలిపారు. ప్రజలకు ఇలాంటి అక్రమ రవాణా గురించి టోల్-ఫ్రీ నంబర్ 1908కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేయాల్సిందని కూడా ఆయన అభ్యర్థించారు. సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### హైదరాబాద్‌లో కల్తీ మాంసం కలకలం..

# మేక మాంసంలో ఎద్దు మాంసం కలిపి హోటళ్లకు సప్లై

**హైదరాబాద్‌లో కల్తీ మాంసం గుట్టురట్టు..**

**మేక మాంసంలో ఎద్దు మాంసం కలిపి హోటళ్లకు అమ్ముతున్న ఉస్మాన్ ఖురేషి అరెస్ట్..**

**50 కేజీల మాంసం సీజ్!**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, తెలంగాణ డెస్క్ :

హైదరాబాద్ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో కల్తీ మాంసం కలకలంగా మారింది. గురువారం నాడు ఉదయం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో వరుసగా భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేక మాంసంలో ఎద్దు మాంసాన్ని కలిపి (కల్తీ చేసి) విక్రయిస్తున్న ఒక ముఠా గుట్టు రట్టయింది. (హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్) అధికారులు, స్థానిక పోలీసులు ఉమ్మడిగా జరిపిన మెరుపు దాడిలో నిందితుడు ఉస్మాన్ ఖురేషి



అడ్డంగా బుక్కయ్యాడు.

50 కేజీల మాంసం సీజ్..

నిందితుడు ఉస్మాన్ ఖురేషి మల్లెపల్లి ప్రాంతంలో షాపు నిర్వహిస్తూ.. తక్కువ ధరకే వస్తుందనే ఆశతో మేక మాంసంలో పెద్ద మొత్తంలో ఎద్దు మాంసాన్ని మిక్స్ చేస్తున్నాడు. ఈ కల్తీ మాంసాన్ని నగరంలోని ఫేమస్ బిర్యానీ పాయింట్లు, హోటళ్లకు తక్కువ ధరకే గుట్టుచప్పుడు కాకుండా సప్లై చేస్తున్నట్లు అధికారుల విచారణలో తేలింది. పక్కా



సమాచారంతో సదరు షాపుపై దాడి చేసిన టాస్క్‌ఫోర్స్ బృందం.. అక్కడ విక్రయానికి సిద్ధంగా ఉంచిన 50 కేజీల కల్తీ మాంసాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసింది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? నగరంలో ఏయే హోటళ్లకు ఈ మాంసాన్ని సరఫరా చేశాడనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

### బాలిక వెయిట్‌లిఫ్టర్లకు బంగారు అవకాశం..

# జిల్లా లీగ్-1 పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ పల్స్, జూలై 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:

వెయిట్‌లిఫ్టింగ్ క్రీడలో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో సాధన చేస్తున్న బాలికలకు సూర్యాపేట జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ మరో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. యువ క్రీడాకారిణుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో జూలై 12, 2026న కోదాడలోని భవ్య ఫంక్షన్ హాల్‌లో లీగ్--1 వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ పోటీల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో మహిళా క్రీడాకారిణులు మాత్రమే పాల్గొనవచ్చు. 2009 నుంచి 2013 మధ్య జన్మించిన వారు సబ్ జూనియర్, 2006 నుంచి 2011 మధ్య జన్మించిన వారు జూనియర్, 2011కు ముందు జన్మించిన వారు సీనియర్ విభాగానికి అర్హులని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులు ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఐడీ కార్డు, ఆధార్ కార్డుతో పాటు అవసరమైన ఒరిజినల్ ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఈ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబర్చే క్రీడాకారిణులకు భవిష్యత్తులో ఉన్నతస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు లభించే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా నుంచి పాల్గొన్నా వారు అర్హత కలిగిన క్రీడాకారిణులు జూలై 5, 2026లోపు తమ పేర్లను మహబూబాబాద్ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొత్త రాంబాబు లేదా అధ్యక్షుడు సుధాకర్ వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. వెయిట్‌లిఫ్టింగ్‌పై ఆసక్తి ఉన్న ప్రతి అర్హత కలిగిన బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన ప్రతిభను నిరూపించుకోవాలని, జిల్లా నుంచి మరిన్ని క్రీడాకారిణులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ఈ పోటీలు దోహదపడతాయని మహబూబాబాద్ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొత్త రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# టీచర్లు, లెక్చరర్లకూ బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకం.. క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, తెలంగాణ బ్యూరో :
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలలో చదువుకునే విద్యార్థులకు మాత్రమే కాక టీచర్లు, లెక్చరర్లకు కూడా శుభవార్త చెప్పింది. విద్యార్థుల పోషకాహార అభివృద్ధి కోసం ముఖ్యమైన నిర్ణయం తీసుకొని పాఠశాలలు, కళాశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా క్యాబినెట్ సమావేశంలో ఈ పథకాల అమలుకు ఆమోదం తెలిపింది.

టీచర్లు, లెక్చరర్ లకు శుభవార్త

ఇదే సమయంలో టీచర్లకు, లెక్చరర్ లకు శుభవార్త చెప్పింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గుతాయని, విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులలో పోషకాహార లోపాలను తగ్గించడం కోసం కూడా ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడుతోంది.

పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేసే నిర్ణయం

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చే పిల్లలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇది విద్యా సమానత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు, పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. కేబినెట్ నిర్ణయం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఈ పథకాలను అమలు చేయనున్నారు.

టీచర్లకు లెక్చరర్లకు ఉచితంగా బ్రేక్ఫాస్ట్ మరియు లంచ్

ఉదయం అల్పాహారంలో పాలు, పండ్లు, ధాన్యాల ఆధారిత ఆహారం అందించాలని, మధ్యాహ్న భోజనంలో సమతుల్యమైన పోషకాహారం ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమం అమలుకు అవసరమైన నిధులు కేటాయించడం, అవసరమైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటు విద్యార్థులకు మాత్రమే కాకుండా, టీచర్లకు లెక్చరర్లకు కూడా ఉచితంగా బ్రేక్ఫాస్ట్ మరియు లంచ్ అందించనున్నారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిర్ణయం

ఈ నిర్ణయం విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, పిల్లల సంక్షేమ సంస్థల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. తెలంగాణలో కూడా ఈ కార్యక్రమం సమర్థవంతంగా నడపడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఎక్కువ సమయం విద్యాలయాలలో ఉండేలా నిర్ణయం



ఔలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థులకు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కూడా ఉపయోగపడుతుందని, పాఠశాలలు, కళాశాలలు సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించడం వారు ఎక్కువ సమయం విద్యాలయాలలో కేటాయించడానికి దోహదం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కేసీఆర్ తిట్టడం కోసమే సభలు

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపణ

హైదరాబాద్ పల్స్, జూలై 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని యాదవుల ఆరాధ్యదైవం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన సమయంలో కమీషన్లకే పెద్దపీట వేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత లోపించిందని, ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, సామాన్య ప్రజలు





అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, వాటి పరిష్కారంపై ప్రభుత్వం ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని, అభివృద్ధి కార్యక్రమాల కంటే రాజకీయ విమర్శలకే ప్రభుత్వం ఎక్కువ సమయం కేటాయిస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని సత్యవతి రాథోడ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించి, ప్రజల సంక్షేమం, ఉపాధి, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్యుపాట్ని, తుమ్మ వెంకట రెడ్డి, పాండు నాయక్, చిలుకోడు సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు, కాడెం బాబు, ఐక్యరాజు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 66 ఏళ్ల నాటి ఒప్పందం: ఆ ఒక్క అస్త్రంతో పాకిస్థాన్‌కు భారత్ చెక్!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02 :
భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సింధు జలాల ఒప్పందంపై గత కొంతకాలంగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గతేడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత నదుల నీటిని పంచుకునే ఈ ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై పాకిస్థాన్ స్పందిస్తూ.. ఇరు దేశాల పరస్పర అంగీకారం లేకుండా ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం గానీ.. మార్పులు చేయడం గానీ సాధ్యం కాదని.. కాబట్టి భారత్ తీసుకున్న నిర్ణయానికి విలువ లేదని వాదిస్తోంది. మరోవైపు తాము తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని.. ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని భారత్ స్పష్టం చేసింద. ఈ నేపథ్యంలో అసలు అంతర్జాతీయ చట్టాలు ఏం చెబుతున్నాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.66 ఏళ్ల క్రితం.. అంటే 1960 సెప్టెంబర్ 19న కరాచీలో వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంతో నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ ఈ చారిత్రాత్మక సింధు జలాల ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం.. మొత్తం 6 నదులను ఇరు దేశాల మధ్య విభజించారు. పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదులపై నియంత్రణను పాకిస్థాన్‌కు.. తూర్పు నదులైన సట్లేజ్, బియాస్, రావి నదుల హక్కులను ఇండియాకు కేటాయించారు. దీని ప్రకారం మొత్తం నీటి ప్రవాహంలో దాదాపు 20 శాతం వాటా భారత్‌కు, 80 శాతం వాటా పాకిస్థాన్‌కు దక్కింది.అయితే ఈ ఒప్పందం ప్రకారం.. ఇరు దేశాలు పరస్పరం అంగీకరించి ప్రత్యామ్నాయ ఒప్పందాన్ని కుదుర్చుకునే వరకు ఈ చట్టం అమలులోనే ఉంటుంది. అంటే ఇందులో ఏకపక్షంగా ఒప్పందం నుంచి తప్పుకునేందుకు



ఎటువంటి నిబంధన లేదు. కాకపోతే అంతర్జాతీయ ఒప్పందాల చట్టానికి సంబంధించిన వియన్నా కన్వెన్షన్‌లోని రెండు ఆర్టికల్స్ ఇక్కడ భారత్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఆర్టికల్ 60: ఏదైనా ఓ పక్షం ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తే దానికి ప్రతిచర్యగా అవతలి పక్షం ఆ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసే హక్కును ఈ చట్టం కల్పిస్తుంది.ఆర్టికల్ 62: కాలక్రమేణా పరిస్థితుల్లో ఊహించని, ప్రాథమిక మార్పులు సంభవించినప్పుడు ఆ ఒప్పందం నుంచి పూర్తిగా తప్పుకునేందుకు ఈ ఆర్టికల్ అవకాశం ఇస్తుంది.ప్రస్తుతం సింధు నదీ పరివాహక ప్రాంతంలోని పర్యావరణం 1960 నాటి అంచనాలకు భిన్నంగా ఉంది. హిమానీ నదాలు కరిగిపోవడం, రుతుపవనాల గమనం మారడం, జనాభా ఒత్తిడి పెరగడం వంటి పర్యావరణ, వాతావరణ మార్పులను అప్పట్లో అంచనా వేయలేదు. కాబట్టి భద్రతా కారణాల కంటే వాతావరణ మార్పుల కోణాన్ని బలంగా వినిపిస్తే.. ఆర్టికల్ 62 ప్రకారం ఈ ఒప్పందం నుంచి తప్పుకోవడానికి భారత్‌కు చట్టపరంగా బలమైన అవకాశం లభిస్తుంది.అయినప్పటికీ వియన్నా కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 26 ప్రకారం 'పెక్టా సుంట్ సర్వాండా' అనే అంతర్జాతీయ సూత్రం ఒకటి ఉంది. దీని అర్థం 'ఒప్పందాలను మంచి ఉద్దేశంతో గౌరవించాలి'. దీని ఆధారంగా చేసుకునే హేగ్‌లోని 'పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్' 2025, 2026 మే నెలలో ఇచ్చిన తీర్పులలో.. భారత్ ఒప్పందాన్ని నిలిపివేసినప్పటికీ, ప్రస్తుతం నడుస్తున్న చట్టపరమైన విచారణలపై దాని ప్రభావం ఉండదని పేర్కొంది. అయితే భారత్ ఈ విచారణలను బహిష్కరించడమే కాకుండా, కోర్టు ఇచ్చిన తీర్పులు కూడా చెల్లుబాటు కాబోవని తేల్చి చెప్పింది. ప్రస్తుతం భారత్ కేవలం శాశ్వత సింధు కమిషన్ సమావేశాలను నిర్వహించకపోవడం, హైడ్రోలాజికల్ డేటాను పంచుకోకపోవడం వంటి 'సహకార నిలిపివేత'ను మాత్రమే చేస్తోంది, కానీ నదీ ప్రవాహాలను ఇంకా మళ్లించలేదు.

# ఇండియన్ ఆర్మీకి రూ. లక్ష కోట్లు,

# ఫుల్ పవర్స్.. చైనా, పాకిస్థాన్ ఖేల్ ఖతం..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02 :
భారత్ కు సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, చైనాతో ఎప్పుడూ ముప్పు పొంచే ఉంది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. భారత్ పై దాడులు చేసేందుకు పాకిస్థాన్ కు చైనా ఆయుధాలు సరఫరా చేసింది. అలాగే చైనాతోనూ గతంలో గాల్వాన్ ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో భారత్ ఆర్మీ ఇరు దేశాల కుట్రలు, కుతంత్రాలను ఎప్పటికప్పుడు ఎండ గడుతూ వస్తూనే ఉన్నాయి.భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ సైన్యానికి అత్యాధునిక శతఘ్నులు, క్షిపణులను సమకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి శుక్రవారం నిర్వహించే అత్యున్నత స్థాయి సమావేశంలో లక్ష కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన రక్షణ ప్రాజెక్టులకు ఆమోదం తెలపనున్నారు. ముక్కోణపు దళాల ఆధునికీకరణ ప్రణాళికల్లో ఇది అత్యంత కీలకమైన అడుగు అని రక్షణ రంగ నిపుణులు బలంగా విశ్వసిస్తున్నారు.ఈ ప్రతిపాదనల్లో సింహభాగం భారత సైన్యానికి (ఆర్మీ) దక్కనుంది. సరిహద్దుల్లో వ్యూహాత్మక పటిష్టం కోసం కదులుతూ దాడి చేసే 300 కే-9 వజ్ర శతఘ్నులను అదనంగా నిర్మించి సేకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. భారతీయ రక్షణ పరిశ్రమలే వీటిని తయారు చేస్తుండడం విశేషం. దీనితో పాటు ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య జరుగుతున్న తీవ్ర యుద్ధ పరిణామాల నేపథ్యంలో, ఆధునిక యుద్ధాలలో కీలకపాత్ర పోషిస్తున్న లాయిటరింగ్ మ్యునిషన్స్ (ఆత్మహుతి డ్రోన్లు) సేకరణ కూడా ఇందులో కీలకం కానుంది.



సైన్యానికి అత్యాధునిక రక్షణ వ్యవస్థలు

శత్రువుల వైమానిక దాడులను సమర్థంగా తిప్పికొట్టేందుకు రష్యా నుంచి అత్యాధునిక 'వెర్బా' మ్యాన్‌ప్యాడ్స్ (భుజంపై నుంచి ప్రయోగించే క్షిపణులు) కొనుగోలు చేయనున్నారు. శత్రు విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లను గాల్లోనే కూల్చేయడానికి ఆర్మీకి ఇవి కవచంలా ఉపయోగపడతాయి. అలాగే సరిహద్దుల్లో ఉంచే మన యుద్ధ ట్యాంకులు, ఇతర సాయుధ వాహనాల భద్రత కోసం అత్యంత శక్తిమంతమైన యాక్టివ్ ప్రొటెక్షన్ సిస్టమ్స్ కొనుగోలుపై కూడా ఈ సమావేశంలో ప్రాథమిక ఆమోదం లభించనుంది.భారత వైమానిక దళం ప్రయోజనాల కోసం శత్రు స్థావరాలపై సుదూర పరిధి నుంచి ఖచ్చితమైన దాడులు చేసే లాంగ్-రేంజ్ స్టాండ్-ఆఫ్ మిస్సైళ్లు, యుద్ధ విమానాలకు గాల్లోనే ఇంధనం నింపే ప్రత్యేక ఎయిర్-టు-ఎయిర్ రీఫ్యూయెలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలు ప్రతిపాదనలు ఈ జాబితాలో ఉన్నాయి. దీనికి తోడు మన దేశ వాయు సరిహద్దుల భద్రతను పర్యవేక్షించేందుకు అత్యంత శక్తిమంతమైన రక్షణ రాడార్ వ్యవస్థలను కూడా సేకరించాలని రక్షణశాఖ సిద్ధమైంది.మరోవైపు నౌకాదళం (నేవీ) బలాన్ని పెంచడంలో భాగంగా నీటి అడుగున శత్రువుల కదలికలను కనిపెట్టే స్వయంప్రతిపత్తి గల వినూత్న వాహనాలు, భారీ రకం టార్పెడోలు, మానవ రహిత ఉపరితల నౌకల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉంది. ఈ భారీ కొనుగోళ్లన్నీ ప్రధానంగా 'మేక్ ఇన్ ఇండియా' విధానంలోని స్వదేశీ కొనుగోలు పరిధిలోనే జరగనున్నాయి. రక్షణ రంగంలో ఆత్మ నిర్భరత పెంచడమే కాకుండా, సరిహద్దు శత్రు సవాళ్లను ఎదుర్కోవడానికి మన రక్షణ దళాలు సర్వసన్నద్ధంగా ఉండేందుకు ఈ నిర్ణయాలు దోహదపడతాయి.


# తోడేళ్లగూడెం-వెన్నారం ప్రజలకు ఊరట.. త్వరలో ప్రభుత్వ బస్సు సేవలు పునరుద్ధరణ




హైదరాబాద్ పల్స్, జూలై 02, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
డోర్నకల్ మండలంలోని తోడేళ్లగూడెం, వెన్నారం గ్రామాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. నిలిచిపోయిన ప్రభుత్వ బస్సు సేవలను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్,ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులను సంప్రదించి ప్రజలకు త్వరితగతిన బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త పగడాల మధు కలిసి గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి రావడంతో అదనపు భారం పడుతోందని వివరించారు. వినతిపై స్పందించిన అధికారులు విద్యార్థుల పాఠశాల, కళాశాల సమయాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన ప్రక్రియ పూర్తిచేసి త్వరలోనే ప్రభుత్వ బస్సును తిరిగి నడిపించనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల చొరవ, స్థానిక నాయకుల కృషితో ప్రభుత్వ బస్సు సేవలు తిరిగి ప్రారంభం కానుండటంపై తోడేళ్లగూడెం, వెన్నారం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటరు జాబితా సవరణ పై ఎమ్మెల్యే శ్రీగణేష్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష





పికెట్, జూలై 02, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వార్డుల వారీగా ఇంఛార్జులు మరియు బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఓ)లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణలకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రతి బూత్‌లోనూ 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, నియోజకవర్గంలో అర్హులైన ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితాలో మిస్ కాకూడదని, ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి, ప్రతి ఒక్కరి వివరాలు సరిచూడాలని, బీఎల్ఏలు, ఇంఛార్జులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గం లోని వివిధ వార్డుల ఇంఛార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం"
అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. ✻ సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

## గోషామహల్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

### మంత్రులతో కలిసి పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







గోషామహల్, జూలై 02,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మంత్రులు, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలతో కలిసి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందిస్తామని,ప్రజా పాలనలో సంక్షేమమే మా ప్రాధాన్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు

### డాక్టర్ రాక కోసం వేచి చూసిన బీజేపీ నేతలు.. డాక్టర్ రాలేకపోవడం.. ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేత



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, జహీరాబాద్: జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు స్థానిక ఇన్‌చార్జ్ డాక్టర్ కిరణ్‌ను కలిసేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులో లేకపోవడంతో నిరసనగా ఖాళీ కుర్చీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పూల సంతోష్ మాట్లాడుతూ.. స్థానిక ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని విమర్శించారు. వైద్యులు, సిబ్బంది , మందుల కొరత, పారిశుద్ధ్య లోపం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధీర్ బండారి, కృష్ణారెడ్డి, బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, అరుణ్ కుమార్, విశ్వనాథ్ యాదవ్, సోమ అనిల్, పాలింకర్ సంతోష్, నరేష్ పాటిల్, బండి వెంకట్, రాయిపల్లి సునీల్, సురేష్, పూరి శివ, పూజ, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, మంజునాథ్, చందు, అబ్బర్, దిల్దర్, రాజ్‌కుమార్, చరణ్, డీకే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాది అంటే ఉగ్రవాదే: పాకిస్థాన్ కు ఇచ్చి పడేసిన భారత్

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, సెంట్రల్ డెస్క్: ఉగ్రవాదంపై తన వైఖరిని భారత్ మరోసారి అంతర్జాతీయ వేదికగా స్పష్టం చేసింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో భారత్ ఎలాంటి రాజీ పడదని ఐక్యరాజ్యసమితి వేదికగా తీర్మానించింది. యూనైటెడ్ నేషన్స్ గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం స్ట్రాటజీ 9 వ సమీక్ష సమావేశంలో ఈ మేరకు యుఎన్‌ఓలో భారత రాయబారి పర్వతనేని హరీశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నిస్సందేహంగా ఖండించాలని పేర్కొన్నారు. టెర్రరిజం అనే హత్యాసిద్ధాంతాన్ని ప్రపంచ దేశాలు మూకుమ్మడిగా కలిసి నిర్మూలించాలని పిలుపునిచ్చారు.“ సరిహద్దు ఉగ్రవాదంపై దశాబ్దాల కాలం నుంచి భారత్ పోరాడుతోంది. ఉగ్రవాదం కారణంగా భారత ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబాలను కోల్పోయారు. సమాజం దెబ్బతింది. ఈ అనుభవాలు భారత్ ను పూర్తిగా మార్చేశాయి. టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా అణచివేయాలి. ప్రపంచదేశాలు ఉగ్రవాదం నిర్మూలనలో పాలు పంచుకోవాలి” అని యుఎన్‌ఓలో భారత రాయబారి పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై జవాబుదారీతనం ఉండాలని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారు.. వెనకాల ఉంచి ప్రోత్సహించే శక్తులు, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చు వాళ్లు, ఆశ్రయం కల్పించే వారిని చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు.

ఉగ్రవాది ఎప్పటికీ ఉగ్రవాదే..

మనమంతా చేతులు కలిపి ఈ డేంజరస్ ఉగ్రవాదాన్ని తరివేయాలి. ఉగ్రవాద వ్యాప్తికి దోహద పడే పరిస్థితులను మనం పరిష్కరించాలి. ఈ ఉగ్రవాద భావజాలాన్ని సమూలంగా నిర్మూలించాలి. మానవ హక్కులను, చట్టబద్ధమైన పాలనను మనం గౌరవించుకోవాలి. మానవుడి జీవించే హక్కుపై ఉగ్రవాదం ప్రత్యక్షదాడి చేస్తుందని భావించాలి” అని పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం నిర్మూలనకు చేపట్టిన చర్యల్లో ఎప్పటికప్పుడు భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలంటే సభ్య దేశాల మధ్య సహకారం, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పాకిస్థాన్ పేరెత్తకుండానే అంతర్జాతీయ వేదికగా భారత్ మరోసారి ఉగ్ర దేశానికి హెచ్చరికలు జారీ చేసింది. గతేడాది ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన మారణహోమంలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనకాల ఉన్నది పాకిస్థాన్ అని తేలడంతో ఆ దేశంపై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది. వాటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అప్పటినుంచి భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.



## 6715 పోస్టులతో ఐబీపీఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్స్ నోటిఫికేషన్..

బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉద్యోగం చేయాలని ఉందా.. ఇంకేందుకు ఆలస్యం. మీకోసం ఇప్పటికే ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ పోస్టుల కోసం నోటిఫికేషన్లు విడుదల చేశాయి. తాజాగా ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సోనల్ సెలెక్షన్ 11 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీల భర్తీకి రంగం సిద్ధం చేసింది. కష్టపడి చదవండి. ఉద్యోగం సంపాదించండి!.

6715 ప్రొబేషనరీ ఆఫీసర్ లేదా మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టులతో ఐబీపీసీఎస్ నోటిఫికేసన్ విడుదల చేసింది. అర్హులైనవారు ఆన్‌లైన్‌లో జూలై 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైనవారికి ప్రతినెల రూ.74,000 నుంచి రూ.76,000 వరకు జీతం అందుకోవచ్చు.

మొత్తం ఖాళీలు: 6715

బ్యాంక్ ఆఫ్ బరోడా- 1900 (ఎస్సీ 285, ఎస్టీ 142, ఓబీసీ 513, ఈడబ్ల్యూఎస్ 190, జనరల్ 770).

బ్యాంక్ ఆఫ్ ఇండియా- 500 (ఎస్సీ 75, ఎస్టీ 37, ఓబీసీ 513, ఈడబ్ల్యూఎస్ 135, జనరల్ 203).

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర- 1100 (ఎస్సీ 165, ఎస్టీ 82, ఓబీసీ 297, ఈడబ్ల్యూఎస్ 110, జనరల్ 446).

సెంట్రల్ బ్యాంక్- 1500 (ఎస్సీ 225, ఎస్టీ 112, ఓబీసీ 405, ఈడబ్ల్యూఎస్ 150, జనరల్ 608).

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- 500 (ఎస్సీ 75, ఎస్టీ 37, ఓబీసీ 135, ఈడబ్ల్యూఎస్ 50, జనరల్ 203).

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్- 550 (ఎస్సీ 84, ఎస్టీ 41, ఓబీసీ 148, ఈడబ్ల్యూఎస్ 54, జనరల్ 223).

పంజాబ్ నేషనల్ బ్యాంక్- 504 (ఎస్సీ 76, ఎస్టీ 38, ఓబీసీ 136, ఈడబ్ల్యూఎస్ 50, జనరల్ 204).

పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్- 504 (ఎస్సీ 24, ఎస్టీ 13, ఓబీసీ 47, ఈడబ్ల్యూఎస్ 15, జనరల్ 62).

యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్‌లో ఖాళీలపై ఇంకా స్పష్టత రాలేదు.

అర్హత: అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కంప్యూటర్‌పై అవగాహన, భాషపై పట్టు తప్పనిసరి. అభ్యర్థులు 20 నుంచి 30 ఏండ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి. లేదా 1996 జూలై 2 నుంచి 2006 జూలై 1 మధ్య జన్మించినవారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, పీడబ్ల్యూడీ, ఎక్స్‌సర్వీస్ మెన్‌కు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం:

మూడు దశల్లో ఉంటుంది. మొదట ప్రిలిమ్స్, అందులో అర్హత సాధించిన వారికి మెయిన్స్. అనంతరం ఇంటర్వ్యూ ఉంటుంది.

ప్రిలిమ్స్: మొత్తం 100 ప్రశ్నలు, వంద మార్కులకు అడుగుతారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30 (30 మార్కులు), న్యూమరికల్ ఎబిలిటీ 35 (30 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ 35 (40 మార్కులు) ప్రశ్నలు అడుగుతారు. ప్రతి సెక్షన్‌కు 20 నిమిషాల చొప్పున 60 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాలి. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు కోత విధిస్తారు. సెక్షనల్ కటాఫ్ ఉంటుంది. అర్హులైన వారిని మెయిన్స్‌కు ఆహ్వానిస్తారు.

మెయిన్స్: మొత్తం 170 ప్రశ్నలు అడుగుతారు. 200 మార్కులు ఉంటాయి. రీజనింగ్ 40 (60 మార్కులు-45 నిమిషాలు), జనరల్, ఎకానమీ, బ్యాంకింగ్ అవేర్‌నెస్ నుంచి 50 ప్రశ్నలు (60 మార్కులు- 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ 40 ప్రశ్నలు (20 మార్కులు- 35 నిమిషాలు), డాటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ 40 (60 మార్కులు- 45 నిమిషాలు), డిస్క్రిప్టివ్ పేపర్ (ఎస్సే అండ్ కాంప్రహెన్షన్) 2 ప్రశ్నలు (25 మార్కులు- 30 నిమిషాలు). మొత్తం 160 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాలి. ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోత విధిస్తారు. ఇందులో అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూకి పిలుస్తారు.

ఇంటర్వ్యూ:మొత్తం 100 మార్కులకు ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో

అప్లికేషన్లకు చివరితేదీ: జూలై 21

అప్లికేషన్ ఫీజు: రూ.850, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.175

ప్రీ ఎగ్జామ్ ట్రైనింగ్: ఆగస్టులో

ప్రిలిమ్స్: ఆగస్టు 22, 23 తేదీల్లో

ప్రిలిమ్స్ ఫలితాలు: సెప్టెంబర్‌లో

మెయిన్స్ ఎగ్జామ్:అక్టోబర్ 4న


ఫలితాలు: నవంబర్‌లో

పర్సనాలిటీ టెస్ట్: నవంబర్‌లో

ఇంటర్వ్యూ: నవంబర్ లేదా డిసెంబర్

తుది ఫలితాలు: 2027 జనవరిలో

వెబ్‌సైట్: డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.ఐబీపీఎస్.ఐఎన్




## పాకిస్తాన్‌కు అఫ్గాన్ ఊహించని షాక్.. ఐసిస్ స్థావరాలపై డ్రోన్లతో దాడి..?

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02 : పాకిస్థాన్--అఫ్గానిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతలు మరో దశకు చేరాయి. పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో ఐసిస్‌కు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడులు చేశామని అఫ్గానిస్థాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తూర్పు అఫ్గానిస్థాన్‌లోని ప్రాంతాలపై పాకిస్థాన్ జరిపిన దాడులకు ప్రతిస్పందనగానే ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది. అఫ్గాన్ వర్గాల ప్రకారం, బలోచిస్థాన్‌లోని పిషిన్ జిల్లా సరనాన్ ప్రాంతంలో ఉన్న ఐసిస్ జాయింట్ సెంటర్‌తో పాటు మరికొన్ని లక్ష్యాలపై దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూపుకు చెందిన పలువురు సభ్యులు మరణించారని అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే మృతుల సంఖ్యపై స్వతంత్ర ధృవీకరణ ఇంకా లేదు.

పాకిస్థాన్--అఫ్గానిస్థాన్ ఉద్రిక్తతకు కారణం ఏమిటి?

సరిహద్దు దాటే మిలిటెంట్ కార్యకలాపాలపై పాకిస్థాన్, తాలిబన్ పాలిత అఫ్గానిస్థాన్ మధ్య కొంతకాలంగా తీవ్ర అనుమానాలు కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ తన భూభాగంలో దాడులకు పాల్పడుతున్న గ్రూపులకు అఫ్గాన్ నేల ఆశ్రయం ఇస్తోందని ఆరోపిస్తుండగా, కాబూల్ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. తాజా డ్రోన్ దాడులు ఈ పరస్పర ఆరోపణల మధ్యే జరిగాయి. తూర్పు అఫ్గానిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలపై సోమవారం పాకిస్థాన్ దాడులు జరిపినట్లు అఫ్గాన్ వైపు చెబుతోంది. ఆ దాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని తమకు ముప్పుగా మారిన లక్ష్యాలపై చర్య తీసుకున్నామని కాబూల్ స్పష్టం చేసింది. “మాకు ముప్పుగా మారిన ఏ లక్ష్యాన్నీ వదిలిపెట్టం” అని అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

డ్రోన్లను అడ్డుకున్నామన్న పాకిస్థాన్

మరోవైపు, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చిన నాలుగు డ్రోన్లను అడ్డుకున్నామని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది. సరనాన్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల సమీపంలో డ్రోన్ శకలాలు గుర్తించామని తెలిపింది. తాలిబన్లు ఇలాంటి కవ్వింపు చర్యలకు దిగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పాకిస్థాన్ హెచ్చరించింది. ఈ ఘటన సరిహద్దు భద్రతతో పాటు ప్రాంతీయ స్థిరత్వంపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ రెండూ తమ చర్యలను ఉగ్రవాద వ్యతిరేక చర్యలుగా సమర్థించుకుంటున్నాయి. అయితే డ్రోన్ దాడులు, ప్రతిదాడులు కొనసాగితే సరిహద్దు ప్రాంతాల్లో పౌరుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాలు మరింత ఒత్తిడికి గురయ్యే పరిస్థితి కనిపిస్తోంది.



## పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల

# రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా స్థాయి స్టేక్‌హోల్డర్స్ తో కన్వర్జెన్స్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డీజీపీ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణకు సమగ్ర సేవలు అందించడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి స్టేక్‌హోల్డర్స్ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో బాధితులకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించడంతో పాటు, బాధితులు మళ్లీ మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రీ-విక్టిమైజేషన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బాధితులకు అవసరమైన ట్రామా హీలింగ్, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వివిధ శాఖలు నిర్వహిస్తున్న సేవలు పోక్సో, అత్యాచార కేసుల




బాధితులకు మరింత సమర్థవంతంగా చేరేలా పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భరోసా సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్‌ను నియమించాల్సిన అవసరం, వైద్య పరీక్షల నివేదికల నాణ్యతను మెరుగుపరచడం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలను భరోసా సెంటర్‌లో నిర్వహించే ప్రతిపాదన, విక్టిమ్ కాంపెన్సేషన్ పెండింగ్ కేసుల పురోగతి, చదువు మధ్యలో మానేసిన బాధిత బాలికలకు ఎలాంటి వివక్ష లేకుండా తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. మాట్లాడుతూ, పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల ప్రతినిధులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించి, పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు విలువైన సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే బాధితులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో డి.ఎల్.ఎస్.ఏ సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డా. లలిత కుమారి, వైద్య అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్మన్ రాజా రెడ్డి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సూర్ రెడ్డి, సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) లలిత కుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) జ్యోతి, డీఎస్పీలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ పి. దేవలక్ష్మి, భరోసా సెంటర్ సిబ్బంది, పోలీసు అధికారులు మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారి.. డీఎస్పీ ఇంట్లో కట్టల కొద్దీ నోట్లు, బంగారం!



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ పోలీస్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సంకిరెడ్డి భీంరెడ్డిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులను గుర్తించారు. ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ ఖాన్ పర్యవేక్షణలో సుమారు 20 బృందాలు ఈ దాడులలో పాల్గొన్నాయి. హైదరాబాద్ శివారు నార్సింగిలోని 'వెస్సెల్లా మీడోస్'లో ఉన్న భీంరెడ్డి నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో విల్లాలు, పెంట్‌హౌస్‌లు, ఫ్లాట్లు, వాణిజ్య సముదాయాలు, ఖాళీ ప్లాట్లు మరియు వ్యవసాయ భూములకు సంబంధించిన కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల సందర్భంగా రూ. 43.06 లక్షల నగదు, 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులను ఏసీబీ అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు గచ్చిబౌలి, తెల్లాపూర్‌లలో ఫ్లాట్లు, మణికొండలో నిర్మాణంలో ఉన్న వాణిజ్య సముదాయంలో వాటా, సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 45 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. అలాగే 'శ్రీ రాఘవేంద్ర రాక్ శాండ్ మినరల్స్'లో రూ. 75 లక్షల మేర పెట్టుబడులు పెట్టినట్టలు నిర్ధారించారు. తెల్లాపూర్‌లో రెండు ఫ్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, నాగోల్ కామినేని ఆసుపత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ పరిధిలో 400 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేటలో 1,000 గజాల స్థలంతో పాటు వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 19.91 లక్షల నగదు నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న భీంరెడ్డిని అదుపులోకి తీసుకుని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు ఏసీబీ ప్రకటించింది. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మార్కెట్ విలువ కోట్లాది రూపాయల్లో ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తుండగా, ఆస్తులు పూర్తిస్థాయి లెక్కింపు ఇంకా కొనసాగుతోంది.

# మహిళా సంఘాలకు యూనియన్ బ్యాంక్ వరలజల్లు....

**రుణాలపై వంద శాతం ఛార్జీలు మాఫీ...**

**స్వయం సహాయక సంఘాలకు యూనియన్ బ్యాంక్ భారీ ఊరట....**

**ప్రాసెసింగ్, ఇన్‌స్పెక్షన్ ఛార్జీలకు 100 శాతం మినహాయింపు...**


హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 02, తెలంగాణ బ్యూరో : మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) ఆర్థిక సాధికారతకు మరింత ఊతమివ్వాలనే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎస్.హెచ్.జి రుణాలపై ప్రాసెసింగ్ ఛార్జీలు, ఇన్‌స్పెక్షన్ ఛార్జీలకు 100 శాతం మినహాయింపు ప్రకటించింది. బ్యాంకు క్రెడిట్ అప్రూవల్ కమిటీ ఈ నిర్ణయానికి ఆమోదం తెలపగా, 2026 జూన్ 29 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు రీజినల్ హెడ్ బి. శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకు నిర్ణయం ప్రకారం క్యాష్ క్రెడిట్ (సిసి) రుణాల్లో రూ.10 లక్షల వరకు ఎలాంటి ప్రాసెసింగ్ ఛార్జీలు లేవు. రూ.10 లక్షలకు మించిన రుణాలపై ప్రతి లక్షకు వసూలు చేస్తున్న రూ.350 ప్రాసెసింగ్ ఛార్జీని పూర్తిగా రద్దు చేశారు. అలాగే టర్మ్ లోన్స్ (టిఎల్) విషయంలో రూ.5 లక్షల వరకు ఎలాంటి ప్రాసెసింగ్ ఛార్జీలు ఉండవు. రూ.5 లక్షలకు పైబడిన రుణాలపై వసూలు చేస్తున్న 1.30 శాతం ప్రాసెసింగ్ ఛార్జీని పూర్తిగా మాఫీ చేశారు. ఇక రూ.5 లక్షలకు పైబడిన ఎస్.హెచ్.జి రుణాలపై ప్రతి త్రైమాసికం వసూలు చేస్తున్న రూ.500తో పాటు జీఎస్టీ ఇన్‌స్పెక్షన్ ఛార్జీలను కూడా పూర్తిగా రద్దు చేశారు. ఈ నిర్ణయంతో ఒక్కో స్వయం సహాయక సంఘానికి మూడు సంవత్సరాల కాలంలో గరిష్టంగా సుమారు రూ.31,860 వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని బ్యాంకు పేర్కొంది. రుణ వ్యయం తగ్గడంతో మహిళా సంఘాలకు మరింత సులభంగా బ్యాంకు రుణాలు



అందుబాటులోకి రావడంతో పాటు మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి, గ్రామీణ జీవనోపాధి అభివృద్ధికి ఇది దోహదపడనుంది. అలాగే మరిన్ని మహిళా సంఘాలు బ్యాంకింగ్ వ్యవస్థలో చేరి ఆర్థిక సమగ్రత మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట రీజినల్ ఆఫీస్ రీజినల్ హెడ్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ..., ఈ ప్రత్యేక రాయితీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వ్యయంతో రుణాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హత కలిగిన అన్ని ఎస్.హెచ్.జి లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమీప యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఇల్లు కొనాలనుకుంటున్నారా? ఈ రాష్ట్రాల్లో మహిళలకు స్టాంప్ ఫీజులో రాయితీ!


దేశంలో మహిళల పేరిట ఆస్తి కొనుగోళ్లను ప్రోత్సహించడం, వారి ఆర్థిక స్వావలంబనను పెంచడం లక్ష్యంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఇందులో భాగంగా, మహిళల పేరు మీద ఆస్తిని రిజిస్టర్ చేస్తే స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయి. ఈ రాయితీల ద్వారా వ ు ఎ ి ా ళ ా కొనుగోలుదారులు లక్షల రూపాయలు ఆదా చేసుకునే అవకాశం ఉంది. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ రాయితీల ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో



పురుషులు 6 శాతం స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉండగా, మహిళల పేరు మీద ఆస్తి రిజిస్టర్ చేస్తే 4 శాతం చెల్లిస్తే సరిపోతుంది. దీనివల్ల 2 శాతం మేర ప్రత్యక్షంగా ఆదా అవుతుంది. ఉదాహరణకు, కోటి రూపాయల విలువైన ఆస్తిపై ఢిల్లీలో మహిళలు రూ. 2 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు. ఇదే తరహాలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు మహిళలకు 1 శాతం వరకు రాయితీని అందిస్తున్నాయి. రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, అస్సాం వంటి రాష్ట్రాల్లో కూడా 1 నుంచి 2 శాతం వరకు రాయితీలు అమల్లో ఉన్నాయి. స్టాంప్ డ్యూటీ తగ్గింపుతో పాటు మహిళలకు మరికొన్ని అదనపు ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కొన్ని బ్యాంకులు మహిళా గృహ కొనుగోలుదారులకు వడ్డీ రేట్లలో స్వల్ప రాయితీలు అందిస్తున్నాయి. అలాగే, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వంటి ప్రభుత్వ పథకాల కింద కూడా ఇంటి యాజమాన్యం మహిళ పేరు మీద ఉంటే ప్రాధాన్యత లభిస్తుంది. అయితే, ఈ రాయితీలు అన్ని రాష్ట్రాల్లో అందుబాటులో లేవన్న విషయాన్ని గమనించాలి. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక వంటి పలు దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక రాయితీలు లేవు. ఈ రాయితీల శాతం, నిబంధనలు రాష్ట్రాలను బట్టి, ఆస్తి విలువను బట్టి మారుతుంటాయి. కాబట్టి, ఆస్తి కొనుగోలు చేసే ముందు స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయాన్ని లేదా న్యాయ నిపుణులను సంప్రదించి తాజా నిబంధనలు తెలుసుకోవడం మంచిది.

# "సైలెంట్ గా ఎదుగుతోంది"... విశాఖపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం!

భారతదేశ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మౌలిక సదుపాయాల రంగంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ప్రపంచ టెక్ దిగ్గజాలు ఇక్కడ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో, విశాఖ భవిష్యత్తులో దేశానికి 'ఏఐ పట్నం'గా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గూగుల్, డిజిటల్ కనెక్సన్ (రిలయన్స్), మెటా వంటి సంస్థలు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో విశాఖను తమ కార్యకలాపాలకు కేంద్రంగా ఎంచుకుంటున్నాయి. ఈ మేరకు... "విశాఖ నిశ్శబ్దంగా ఎదుగుతోంది" అంటూ జాతీయ మీడియా సంస్థ 'ది ఎకనామిక్ టైమ్స్' ఓ సమగ్ర కథనం వెలువరించింది.



గూగుల్ భారీ అడుగు

అమెరికా వెలుపల తన అతిపెద్ద మౌలిక సదుపాయాల పెట్టుబడికి గూగుల్ విశాఖను ఎంచుకోవడం ఈ పరిణామాల్లో అత్యంత కీలకం. గూగుల్ ఇక్కడ ఏకంగా 15 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 1.25 లక్షల కోట్లు) పెట్టుబడితో 'గూగుల్ ఏఐ హబ్' ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా అత్యాధునిక డేటా సెంటర్లు, సబ్‌సీ కేబుల్స్, స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులు, స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టనుంది. 'అమెరికా-ఇండియా కనెక్ట్' పేరుతో విశాఖను సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలతో సముద్రగర్భ కేబుల్స్ ద్వారా అనుసంధానించనుంది.

పోటీ పడుతున్న దిగ్గజాలు

గూగుల్ మాత్రమే కాకుండా ఇతర సంస్థలు కూడా విశాఖపై దృష్టి సారించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్, డిజిటల్ రియాల్టీల జాయింట్ వెంచర్ అయిన 'డిజిటల్ కనెక్షన్'.. 2030 నాటికి రూ.98,000 కోట్ల పెట్టుబడితో 400 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల ఏఐ-నేటివ్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించాలని యోచిస్తోంది. మరోవైపు, సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' కూడా సిఫీ టెక్నాలజీస్ నిర్మిస్తున్న 500 మెగావాట్ల హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌లో లీజుకు స్థలాన్ని తీసుకుంటున్నట్లు సమాచారం.

విశాఖ ఎందుకంత ప్రత్యేకం?

ప్రపంచ సంస్థలను విశాఖ ఆకర్షించడానికి అనేక కారణాలున్నాయి. సముద్ర తీర ప్రాంతం కావడం సబ్‌సీ కేబుల్స్ ల్యాండింగ్‌కు అనువుగా ఉంది. బెంగళూరు, ముంబై వంటి నగరాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో పాటు, భారీ స్థాయిలో భూమి లభ్యత, పోర్టు సౌకర్యం, పునరుత్పాదక ఇంధన వనరులు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 600 ఎకరాల భూమి కేటాయించడం, అనుమతులను వేగవంతం చేయడం, అనువైన విద్యుత్ విధానాలు వంటి ప్రోత్సాహకాలు పెట్టుబడుల ప్రవాహానికి ఊతమిస్తున్నాయి. ఈ పరిణామాలు కేవలం డేటా సెంటర్లకే పరిమితం కాకుండా విద్యుత్, కనెక్టివిటీ, స్థానిక నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలను కలుపుకొని ఒక సంపూర్ణ ఏఐ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నాయి. ఈ భారీ పెట్టుబడులతో విశాఖపట్నం ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోవడమే కాకుండా, భారతదేశ ఏఐ ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఒక కీలక పాత్ర పోషించనుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.